**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల   బుధవారం 4 సెప్టెంబర్ 2024   పేజీలు : 4 వెల : 2.00


## గుండె కరిగిపోయే దృశ్యాలు, మనసు చెదిరిపోయే దృశ్యాలు చూశా :సీఎం రేవంత్




- వరద బాధితులకు సహాయక చర్యలు...
- ఇకపై జిల్లాల్లోనూ హైడ్రా ఆపరేషన్...
- ఆక్రమణలపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు...

**మన వార్త** వరుసగా రెండోరోజు సీఎం రేవంత్ రెడ్డి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్కలతో పాటు ఎమ్మెల్యేలతో కలిసి క్షేత్రస్థాయిలో వరద నష్టాన్ని పరిశీలిస్తున్నారు.ఖమ్మం జిల్లాలో వరద బాధిత ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన సీఎం రేవంత్‌రెడ్డి. ఖమ్మం నుంచి రోడ్డుమార్గం ద్వారా మహబూబాబాద్ చేరుకున్న సీఎం%ా% సీతారాం తండాలో వరద బీభత్సాన్ని కళ్లారా చూశారు. కొట్టుకుపోయిన రహదారులను పరిశీలించారు. అనంతరం పురుషోత్తమయ్యగూడెం చేరుకున్న రేవంత్ బృందం.. అక్కడ నీటమునిగిన పంట పొలాలను పరిశీలించారు. జరిగిన నష్టంపై వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వరద బాధితులతో మాట్లాడిన సీఎం రేవంత్.. ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం జిల్లాలో వరద నష్టంపై, మహబూబాబాద్ కలెక్టరేట్‌లో అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.ఎక్కడికక్కడ వరద సమస్యలు పరిష్కరించేలా.. కలెక్టర్లకు, ఇంచార్జ్ మంత్రులకు పూర్తి స్వేచ్ఛనిస్తున్నామని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. వరదలతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులు దెబ్బతిన్నాయని.. ప్రాణనష్టం తగ్గించగలిగామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రెవెన్యూ, పోలీస్ అధికారులను అభినందిస్తున్నానన్నారు. వరద బాధితులకు సహాయక చర్యలు కొనసాగుతాయని.. 30 వేల ఎకరాల్లో పంటనష్టం జరిగినట్టు అంచనా అందిందన్నారు.కాగా.. రాష్ట్రంలో ఆక్రమణలపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా చెరువులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. హైడ్రా తరహా వ్యవస్థను జిల్లాలకు కూడా విస్తరిస్తామన్నారు. అలాంటి వ్యవస్థతోనే కఠిన చర్యలు తీసుకోవాలంటూ అధికారులకు సూచించారు. ఎవరెన్ని మాట్లాడినా ఆక్రమణలకు ఫుల్‌స్టాప్ పెట్టాల్సిందేన్నారు. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా హైడ్రా ముందుకు వెళ్తుందన్నారు. చెరువుల కబ్జాలతోనే ఈ ప్రకృతి వైపరీత్యమని.. చెరువులు, కుంటల కబ్జాలపై చర్యలు తప్పవు అంటూ హెచ్చరించారు. నాలాల ఆక్రమణలను ఉపేక్షించేదిలేదని.. కబ్జాలు, ఆక్రమణలు చేసేవారు ఎంతటివారైనా వదిలేదిలేదంటూ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టంచేశారు.

## తిరుమలలో తగ్గిన భక్తుల రద్దీ...
## రెండు గంటల లోపే దర్శనం



**మన వార్త** భారీ వర్షాల నేపథ్యంలో తిరుమలలో భక్తుల రద్దీ భారీగా తగ్గింది. నిన్న, మొన్నటి వరకు సర్వదర్శనానికి కనీసం 18 గంటల సమయం పట్టగా.. ఇప్పుడు 6 గంటల్లోనే శ్రీవారి దర్శనం పూర్తవుతుంది.ఉచిత సర్వదర్శనం కోసం 5 కంపార్టుమెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. ఇక టైమ్ స్లాట్ (ఎస్ఎస్‌డీ) దర్శనానికి 3 కంపార్టుమెంట్లలో భక్తులు వేచి ఉండగా.. శ్రీవారి దర్శనానికి 3 గంటల సమయం పడుతుంది. రూ. ప్రత్యేక ప్రవేశ దర్శనానికి 2 గంటల సమయం పడుతుంది.సోమవారం నాడు తిరుమల శ్రీవారిని 63,936 మంది భక్తులు దర్శించుకున్నారు. 18,697 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. శ్రీవారి హుండీ ఆదాయం 4.55 కోట్లుగా ఉంది. అక్టోబర్ 4 నుంచి జరిగే బ్రహ్మోత్సవాల్లో అతి ముఖ్యమైన గరుడ సేవ 8వ తేదీన నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో అక్టోబర్ 7వ తేదీ రాత్రి 9 గంటల నుంచి అక్టోబర్ 9వ తేదీ ఉదయం 6 గంటల వరకు ఘాట్ రోడ్డులో ద్విచక్రవాహనాలను అనుమతించమని టీటీడీ తెలిపింది. ఈ విషయాన్ని గమనించి భక్తులు సహకరించాలని కోరింది.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## కనిపిస్తే కాల్చి పారేయండి
## యోగి సర్కార్ సంచలన నిర్ణయం....



**మన వార్త** ఉత్తరప్రదేశ్ లో తోడేళ్లు ప్రజలపై దాడి చేస్తున్న వేళ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తోడేళ్లు కనిపిస్తే కాల్చి పారేయాలని ఆదేశాలు జారీ చేసింది.గత కొద్ది రోజులుగా బహరాయిచ్ జిల్లా ప్రజలపై తోడేళ్ల గుంపు దాడి చేస్తోంది. ఈ జీవాల దాడిలో ఇప్పటివరకు 10 మంది మరణించగా.. 30 మంది తీవ్రంగా గాయపడ్డారు. తోడేళ్లను పట్టుకునేందుకు ఇప్పటికే ప్రభుత్వం అటవీ శాఖతో కలిసి "ఆపరేషన్ భేడియా" ను చేపట్టింది. ఈ ఆపరేషన్ లో తోడేళ్లను పట్టుకునేందుకు అధికారులు వినూత్న ప్రయత్నాలు చేస్తున్నారు. అయినా నాలుగు తోడేళ్లు మాత్రమే పట్టుకోగలిగారు. ఆరు తోడేళు ఉండగా.. నాలిగింటిని పట్టుకున్నామని, మిగిలినా రెండు ఎన్ని ప్రయత్నాలు చేసినా చిక్కడం లేదని అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. అంతేగాక తోడేళ్లు ఎప్పటికప్పుడు వాటి వ్యూహాన్ని మార్చుకుంటున్నాయని, రెండు రోజులకు ఒక కొత్త గ్రామాన్ని ఎంచుకొని దాడి చేస్తున్నాయని తెలిపారు. అధికారులు ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజలపై తోడేళ్ల దాడులు ఆగడం లేదని, సోమవారం రాత్రి కూడా ఓ చిన్నారిపై దాడి చేసి గాయపరిచాయని పేర్కొన్నారు. దీంతో యోగి సర్కార్ అటవీ అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చింది. తోడేళ్లు పట్టుకోవడం సాధ్యం కాని తరుణంలో వాటిని కాల్చివేయాలని చెప్పింది. అయితే ఇది చివరి అవకాశంగా మాత్రమే ఉపయోగించాలని పేర్కొన్నట్లు జాతీయ మీడియా కథనాలు వెలువరించాయి.


## విల్లాల విలవిల



**మన వార్త** నగరంలో కాలుష్య కోరలు. చెవులు బద్ధలయ్యే ట్రాఫిక్ చప్పుళ్ల నుంచి దూరంగా పచ్చని ప్రకృతి మధ్య ఇల్లు ఉంటే ప్రశాంతంగా ఉండొచ్చనే ఆశతో కోట్లు వెచ్చించి విల్లాలు కొన్న వారికి ఇప్పుడా ప్రశాంతతే కరువువైంది! రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం మోకిలా గ్రామ పరిధిలోని అత్యంత విలాసవంతమైన 'లా పొలామా' కమ్యూనిటీలోకి వరద ముంచెత్తింది. ఇక్కడ 212 విల్లాలున్నాయి. మొత్తంగా వెయ్యిమంది దాకా ఉంటున్నారు. ఇక్కడ రూ.3 కోట్ల నుంచి గరిష్ఠంగా రూ.6 కోట్ల దాకా వెచ్చించి విల్లాలు కొనుక్కున్నారు. పచ్చని చెట్లు.. పక్షుల కిలకిలరావాలతో హాయి గొలిపే ఆ కమ్యూనిటీలో భారీ వర్షాల కారణంగా మోకాలి లోతు వరద నిలిచింది.లోపల రోడ్లన్నీ మునిగిపోయి చెరువును తలపించాయి. కమ్యూనిటీలోకి వెళ్లే దారులన్నీ బంద్ అయ్యాయి. లోపల 12 విల్లాల్లోకైతే ఇళ్లలోకి కూడా నీళ్లొచ్చాయి. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య సోమవారం 'లా పొలామా'కొచ్చారు. ప్రత్యేకంగా రెండు మోటార్లను ఏర్పాటు చేయించడంతో నీటిని సిబ్బంది బయటకు పంపారు. వరద తొలగింపునకు 'లా పొలామా' ప్రహరీని యంత్రాలతో కొంతమేర పగులగొట్టడం గమనార్హం. కాగా నాలా ప్రవాహానికి అడ్డంగా ఈ విల్లాలను నిర్మించినట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. భారీ వర్షం పడినప్పుడల్లా కొండకల్, కొండకల్ తండా గ్రామాల వైపు ఉన్న నాలాలోకి వెళ్లాల్సిన ప్రవాహం నిలిచిపోయి.. ఆ వరద నీరంతా కమ్యూనిటీలోకి పొంగుతోందని.. ఈసారి వర్షం ఎక్కువవడగా పడటంతో సమస్య ఎక్కువైందని స్థానికులు చెబుతున్నారు.

## హైడ్రా ఎఫెక్ట్తో తగ్గిన రిజిస్ట్రేషన్లు





**మన వార్త** ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో హైడ్రా పలువురి రాజకీయ నాయకులు, సినీ సెలబ్రిటీల గుండెల్లో దడ పుట్టిస్తోంది. హైడ్రాతో జనంలో భయాందోళనలు మొదలయ్యాయి.ఇటీవలే నాగార్జున ఎన్ కన్వెన్షన్ ను అక్రమ కట్టడంగా చూపించి కూల్చివేసిన విషయం తెలిసిందే. హైదరాబాదులో కూడా చెరువులు ఆక్రమణలు, ఎఫ్టీఎల్ , బఫర్ జోన్ ల పరిధిలో అక్రమంగా నిర్మించిన వాటిని ఎక్కడికక్కడా కూల్చేశాయి. ప్రభుత్వ భూముల్లో కట్టిన ఏ ఇళ్లను కూడా వదలట్లేదు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లోని భారీ వర్షాల కారణంగా హైడ్రా కూల్చివేతలకు కాస్త బ్రేక్ ఇచ్చింది. అయితే హైడ్రా కూల్చివేతల ప్రభావం రిజిస్ట్రేషన్ల శాఖపై చూపిస్తున్నట్లు తెలుస్తోంది. గత నెలతో పోలిస్తే రూ.320 కోట్ల మేర ఆదాయం తగ్గిపోయింది. జూలై నెలతో పోలిస్తే రిజిస్ట్రేషన్లు భారీగా తగ్గిపోయాయి. జీహెచ్ఎంసీ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ – మల్కాజ్గిరి, సంగారెడ్డిలో 58,000 రిజిస్ట్రేషన్లు అయ్యాయి. ఆగస్టులో 41,200 రిజిస్ట్రేషన్లు అయ్యాయి. జూలైలో రిజిస్ట్రేషన్ల ద్వారా వచ్చిన ఆదాయం రూ.1105 కోట్ల ఆదాయం రాగా.. ఆగస్టులో రూ.320 కోట్ల మేర ఆదాయం తగ్గి రూ.785 కోట్లకి పడిపోయింది.

## వరదలపై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం



**మన వార్త** తెలంగాణా లో గత మూడు రోజుల నుంచి రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి. రాష్ట్రంలోని వరద ప్రభావిత ప్రాంతాలు, పునరావాస కేంద్రాల్లో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని మంత్రి రాజా నరసింహ అధికారులను ఆదేశించడం జరిగింది.అవసరమైన వారందరికీ పరీక్షలు చేసి, మందులు ఇవ్వాలన్నారు. వర్షాల వల్ల ఏర్పడిన వరదల కారణంగా జ్వరాలు, డయేరియా వంటి అనేక రకాల వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. కావున ముందస్తుగానే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఫీవర్ సర్వే అక్కడ బందీగా చేయాలంటూ చెప్పారు. అందుకే ప్రజల వద్దకే వెళ్లి వైద్య సేవలను అందించాలని సూచనలు జారీ చేశారు.

## గొరంటాల గ్రామంలో CMRF చెక్కుల పంపిణీ...



**గంభీరావుపేట సెప్టెంబర్ 3 మన వార్త ప్రతినిధి**

గొరంటాల గ్రామంలో దానవేణి లత అనారోగ్యంతొ ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స పొందిన నిరుపేదలకు వెన్ను దన్నుగా కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా సీఎంఆర్ఎఫ్ 25,000,రుపాయల చెక్కను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యుండి హమీద్ జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి , అద్వార్యంలొ లబ్ధిదారులకు చెక్కును అందించడం జరిగింది,లబ్దిదారులు, కాంగ్రెస్ పార్టీకి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు,ఇ సందర్భంగా పార్టీ పెద్దలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పెదల పక్షాన నిలబడి అన్ని విధాలుగా అండదండగా ఉంటుంది అనారోగ్యం చెంది ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స పొందిన వారికి ఆర్థిక బలోపేతానికి సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చర్జి కేకే మహేందర్ రెడ్డి ప్రభుత్వ వీప్ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ సహకారంతో గౌరవనీయులు ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి సింయం నిధులను నిరుపేదలకు అండ దండగా ఉంటున్నందుంకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు, ఇట్టి కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుచ్చగారి అంజాగౌడ్,బొలగం శ్రీనివాస్,దండవేణి శ్రీనివాస్, రఘువీరప్రసాద్, అంజయ్య, రాగుల అంజిరెడ్డి,అరున్ గౌడ్, దేవయ్య, హమీర్, హస్లం, పవన్ సాయి,లు మరియు తదీతరులు పాల్గొన్నారు

## నీలకంఠ స్వామి శోభ యాత్ర లో ఎమ్మెల్యే



**మహబూబ్ నగర్. సెప్టెంబర్ 03. (మన వార్త ప్రతినిధి ).**

నీలకంఠ స్వామి వారి అనుగ్రహం అందరిపై ఉండాలన్నారు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి . పట్టణంలోని వీరన్న పేట లో కొలువైన శ్రీ నీలకంఠ స్వామి వారి శ్రావణ మాస ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన శోభ యాత్ర లో ఆయన పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, లక్ష్మణ్ యాదవ్, కౌన్సిలర్ అంజయ్య, బుద్దారం సుధాకర్ రెడ్డి, మద్దూరు కృష్ణ, కోట్ల చంద్రయ్య , లీడర్ రఘు, చందు, డి కె ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## అంబులెన్స్ లో మహిళా ప్రసవం



**కోనరావుపేట, సెప్టెంబర్ 3 ( మన వార్తా ప్రతినిధి)**

అంబులెన్స్ లోనే మహిళ ప్రసవించిన సంఘటన జిల్లాలోని కోనరావుపేట మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని బవుసాయిపేట గ్రామానికి చెందిన షేక్ గోరేబి కి సోమవారం ఉదయం పురిడినొప్పులు రాగా, కుటుంబ సభ్యులు 108 కి సమాచారం అందించారు. 108 సిబ్బంది అంబులెన్స్ తో గోరేబి ఇంటికి చేరుకొని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో ఆడపిల్లకు జన్మనిచ్చింది. ఇది ఈమెకు నాలుగో సంతానం. కాగా ఇద్దరమ్మాయిలు, ఒక బాబు ఉన్నారు. పురిటి నొప్పులు పడుతున్న గోరేబి ప్రసవించడానికి ఆశా వర్కర్ ఏం.బాబాయి, పైలెట్ చాణక్య, ఈఎంటి గణేష్ సకాలంలో తగిన చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు వారు తెలిపారు. ప్రసవం అనంతరం తల్లి బిడ్డను వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. సకాలంలో చర్యలు తీసుకున్న అంబులెన్స్ సిబ్బందికి గోరేబి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పాల్వంచ లోవరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే కోనంనేనీ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 3 (మన వార్త ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాపాల్వంచ పట్టణంలోని ఇందిరా కాలనీ,మాలి కాలనీ వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన జమ్ అయిన కాలువలు పూడిక తీయాలని,మంచి నీటి సమస్య లేకుండా చూడాలని,అదేవిధంగా మరమ్మతులు చేయవలసిన రోడ్లకు, డ్రెయిన్స్ నిర్మాణానికి ఎస్టిమేషన్ చేయమని అధికారులు ఆదేశించిన స్థానిక కొత్తగూడెం శాసనసభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఈ పర్యటనలో వారితోపాటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తహసిల్దార్ వివేక్, ఎంపీడీవో కే విజయభాస్కర్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ డి ఇ, మరియు నాయకులు ముత్యాల విశ్వనాథం, అడుసుమిల్లి సాయిబాబా,విసంశెట్టి పూర్ణ, బండి నాగేశ్వరరావు,సుధాకర్, శనిగరపుశ్రీనివాస్,నాగరాజు,జకరయ్య,అన్నారపువెంకటేశ్వర్లు,వార్డు ప్రజలు ఉన్నారు

## తెలుగు రాష్టాలకు యంగ్ టైగర్ ఎన్టీఆర్ భారీ విరాళం ప్రకటించారు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 3( మన వార్తా ప్రతినిధి )**తెలుగు రాష్ట్రాలకు యంగ్ టైగర్ ఎన్టీఆర్ భారీ విరాళం ప్రకటించారు. తెలంగాణకు రూ. 50 లక్షలు, ఏపీకి రూ. 50 లక్షలను ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేస్తున్నట్లు మంగళవారం ట్విట్ చేశారు. భారీ వర్షాల వల్ల తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న బీభత్సం నన్ను ఎంతగానో కలచివేసింది. ఈ విపత్తు నుంచి తెలుగు ప్రజలు త్వరగా కోలుకోవాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నాను.అని ఎన్టీఆర్ తెలిపారు. మరోవైపు టాలీవుడ్ హీరో విశ్వక్ సేన్ కూడా ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్కు రూ. 5 లక్షలు విరాళం అందజేశారు

## నిజాంపేట్ కమీషనర్ ను కలిసిన డిప్యూటీ మేయర్....



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్, 03, (మన వార్త)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ లో నూతనంగా పదివి భాద్యతలు చేపట్టిన నిజాంపేట్ మునిసిపల్ కమీషనర్ డి.సౌజన్య ను నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందించి శాలువాతో సత్కరించిన నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బాలాజీ నాయక్,సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్, సుబ్బారావు నాయకులు స్టాలిన్ రెడ్డి,మెహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ గౌడ్ ఆదేశానుసారం బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకుల పంపిణీ..



**మహబూబ్ నగర్. సెప్టెంబర్ 03. (మన వార్త ప్రతినిధి)**

మహబూబ్ నగర్ నియోజక వర్గం ఆదర్శ నగర్ 523 సర్వే నెంబర్ కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా ఇళ్ళు కులగొడ్డినందుకురోడ్డుమీద పడ్డ బాధిత కుటుంబాలకు మంగళవారంగత 6 రోజుల నుండి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మరియు పార్టీ నేతలు బాధితులకు అండగా అంటూ వారికి మూడు పూటలా ఆహారం పంపిణీ చేస్తూ.బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. బాధితులకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటామని %దీ=హా% పార్టీ నేతలు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ పట్టణ అధ్యక్షులు కోరమోని నరసింహులు మాజీ మున్సిపల్ చైర్మన్ గంజి వెంకన్న మాజీ మూడా చైర్మన్. తాటి గణేష్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్.శ్రీనివాస్ రెడ్డి ,నవకాంత్, కిషన్ పవర్, రామ కృష్ణ,పల్లే రవి,గణేష్ యాదవ్,రాజు రామకృష్ణ మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి...



**సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండు బానేష్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 3( మన వార్తా ప్రతినిధి )**

రాష్ట్రంలో పట్ట నష్టం 5, లక్షల ఎకరాల్లో పత్తి, వరి, మొక్కజొన్న, మిరప నష్టం జరిగిన పంటలకు ఎకరాకు 30, వేల నష్టపరిహారం చెల్లించాలి, రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు వరి, పత్తి, మొక్కజొన్న, మిర్చి, వంటి పంటలుపూర్తిగాదెబ్బతిన్నాయితక్షణమే ప్రభుత్వం నష్టపోయిన రైతులు, కౌలు రైతులను ఆదుకోవాలి ఎకరాకు 30 వేల నష్టపరిహారం ఇవ్వాలి ఈ తీవ్ర ముప్పు నుండి రైతులు, కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి పంట నష్టం అంచనాలను తయారు నీట మునిగి న వాణి జ్య ఆహార పంటల దిగుబడులు బాగా తగ్గిపోయో పరిస్థితి ఉన్నందున నీట మునిగిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి, పంట నష్టానికి రూ,15-20 వేల వరకు నష్టపరిహాన్ని వాస్తవ సాగు దారులకే ఇవ్వాలి, క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలి తక్షణమే రైతులకు ప్రభుత్వం నష్టపరిహారాన్ని చెల్లించాలని కోరారు,

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిద్దాం..



**-ఐకమత్యంతో ముందుకు వెళ్దాం,**

**-పండుగకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం ఉంటుంది,**

**వేములవాడ, సెప్టెంబర్ 03 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిద్దామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై చర్చించేందుకు వినాయక విగ్రహాల మండపాల బాధ్యులు, ఆయా శాఖల అధికారులు, హిందూ ఉత్సవ సమితి సభ్యులు, ముస్లిం, క్రైస్తవ ప్రతినిధులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో మంగళవారం శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ చైర్ పర్సన్లు జిందం కళ, రామతీర్థం మాధవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రజలంతా ఐక్యమత్యంతో చేసుకోవాలని కోరారు. మన దేశ సంస్కృతి, సంప్రదాయాలు ఇతర దేశాలకు ఆదర్శ ప్రాయంగా నిలుస్తున్నాయని వివరించారు. పండుగకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. మండపాల నిర్వాహకులు, యువత అధికారులు చెప్పే సలహాలు పాటించాలని సూచించారు. ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## పేదలను వైద్యం పేరిట పీల్చి పిప్పి చేస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలి..



**బోయిన్పల్లి మండల సిపిఎం పార్టీ శాఖ డిమాండ్,**

**వేములవాడ, సెప్టెంబర్ 03 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రవేట్ ఆసుపత్రులు, పేదలు వైద్యం కోసం అని వెళితే, వారి బలహీనతను ఆసరా చేసుకుని, వైద్యాన్ని బిజినెస్ గా మార్చుకొని అడ్డు అదుపు లేకుండా, పేదల నడ్డి విరుస్తూ, లక్షల రూపాయలు పేదల రోగులనుంచి హాస్పిటల్ బిల్లు పేరిట అడ్డగోలుగా వసూలు చేస్తూ పేదలను మరింత నీరపేదులుగా మార్చి ప్రైవేట్ ఆస్పత్రులు సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా, ప్రైవేట్ ఆస్పత్రులపై నిగా పెట్టకుండా ఈ ప్రభుత్వం చేతులెత్తేస్తుంది. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం పేద రోగుల వైపు నిలబడి ప్రైవేట్ ఆస్పత్రులకు అడ్డుకట్ట వేయాలని ఈ ప్రభుత్వాన్ని కి పత్రిక ముఖంగా బోయిన్పల్లి మండల సిపిఎం పార్టీ శాఖ కన్వీనర్ గురజాల శ్రీధర్ పత్రిక ముఖంగా విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.

## కిన్నెరసాని వరద ప్రభావంతో కొట్టుకుపోయిన వరి పొలాలను పరిశీలించిన శాసనసభ్యులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 3( మన వార్తా ప్రతినిధి )**

పాల్వంచ మండలం: నాగారం కాలని నందు కిన్నెరసాని వరద ప్రభావం వల్ల కొట్టుకుపోయిన పంట పొలాలను మామిడి తోటలను అధికారుల బృందంతో సందర్శించి జరిగిన పంట నష్టాన్ని, కొట్టుకుపోయిన చెక్ డాం ను ఎస్టిమేట్ చేయాలని, వరద ప్రభావంతో నష్టపోయిన ప్రతి రైతుకు అందవలసిన తక్షణ సాయం అందించాలని ఎంత మేరకు పంట నష్టం జరిగిందో వెంటనే నివేదికను పంపాలని అధికారులను ఆదేశించిన స్థానిక కొత్తగూడెం శాసనసభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఈ కార్యక్రమంలో వారితో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అధికారులు తాసిల్దార్ వివేక్, ఎంపీడీవో కే విజయభాస్కర్ రెడ్డి, అగ్రికల్చర్ ఏవో పి ఎస్ శంకర్, పి ఆర్ డి ఈ రామకృష్ణ, ఎలక్ట్రిసిటీ ఎ డి నందయ్య, ఆర్. అండ్.బి డి ఈ నాగేశ్వరావు,నాయకులు ముత్యాల విశ్వనాథం,విసం శెట్టి పూర్ణచంద్రరావు,సిపిఐ నాయకులు పాల్గొన్నారు

## ఎల్ ఐ సి జమ్మికుంట శాఖ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు..



**జమ్మికుంట, సెప్టెంబర్ 03( మన వార్త ప్రతినిధి):**

ఎల్ఐసి వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు.జీవిత బీమా సంస్థ( ఎల్ఐసి) 68 వ వార్షికోత్సవం సందర్భంగా ఎల్ఐసి జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మండల పరిధిలోని తొమ్మిది పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. తెలంగాణ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానాన్ని పొందగా, ద్వితీయ స్థానాన్ని శ్రీ కాకతీయ హై స్కూల్, తృతీయ స్థానాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపల్లి విద్యార్థిని విద్యార్థులు కైవసం చేసుకున్నారు.విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి క్విజ్ పోటీలు చాలా ఉపకరిస్తాయని అటువంటి గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎల్. ఐ. సి శాఖ వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ అభినందనలు తెలిపారు.ప్రధానోపాధ్యాయున్ని ఎల్ఐసి వారు శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ ఇమాన్యుల్,అసేస్టెంట్ అడ్మినిస్ట్రేటర్ ఆఫీసర్ ఇంద్రసేనా రెడ్డి,డెవలప్మెంట్ ఆఫీసర్ ఎల్పుల రాజేందర్,బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, మర్రి అవినాష్, కె రవికుమార్,చంద్రశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల స్వీకరణ..



**జమ్మికుంట, సెప్టెంబర్ 03( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో కాళీలు వున్నట్లు,వాటికోసం స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తులు సీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ లచ్చయ్య ఒక ప్రకటనలో ద్వారా తెలిపారు. ఎంపీసీ బైపిసి గ్రూపులలో అన్ని కేటగిరీలకు సీట్లు ఖాళీ ఉన్నాయని పేర్కొన్నారు. ఆసక్తికర విద్యార్థులు ఈనెల 5న కళాశాల ప్రిన్సిపాల్ ను సంప్రదించి అడ్మిషన్ పొందవచ్చని సూచించారు. వివరాల కోసం 799 5010 584, 9440 3472 70, 8374 763 603 గల ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

## మిషన్ భగీరథ ప్లాంట్ ను పరిశీలించిన ఎమ్మెల్యే



**మహబూబ్ నగర్. సెప్టెంబర్. 03 (మన వార్త ప్రతినిధి )** మహబూబ్ నగర్ మండలంలోని మన్యం కొండలో ఉన్న మిషన్ భగీరథ ప్లాంట్ ను అధికారులతో కలిసి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. ప్లాంట్ పనిచేసే విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్లాంట్ లోని ప్రతి హౌస్ దగ్గరకు వెళ్ళి క్షుణ్ణంగా పరిశీలించారు. ఎమ్మెల్యే తో పాటు గా ఎఇ మహేష్, డిఇ వెంకట్ రెడ్డి , వినోద్ కుమార్, సిరాజ్ ఖాద్రీ, మల్లు నర్సింహ్మారెడ్డి, బుద్దారం సుధాకర్ రెడ్డి , శ్రీనివాస్ యాదవ్, నరేంధర్ రెడ్డి , మల్లు అనిల్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్రాములు, లక్ష్మారెడ్డి, సంజీవ్ రెడ్డి, సిద్దప్ప తదితరులు ఉన్నారు.

## చతిస్గడ్ లో భారీ ఎన్కౌంటర్ 9 మంది మావోయిస్టులు మృతి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 3 (మన వార్తా ప్రతినిధి )** చతిస్గడ్ లో భారీ ఎన్కౌంటర్ దంతేవాడ బీజాపూర్ జిల్లా సరిహద్దులోని బైరాన్ గార్డ్ టానా పరిధిలో ఉదయం 10. 30 నిమిషాలకు డిఆర్జి సిఆర్పిఎఫ్ సంయుక్త పోలీస్ బలగాలు భారీ ఎత్తున మావోయిస్టులు సమావేశమయ్యారని విశ్వనీయ సమాచారం మేరకు సంయుక్త సెర్చ్ అండ్ కుబీంగ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా మావోయిస్టులు ఎదురుపడి ఒక్కసారిగా మావోయిస్టులు పోలీసులు పైకి ఎదురుకాల్పులు మొదలుపెట్టారు మావోయిస్టులు పోలీసు భద్రత బలగాల మధ్య తీవ్ర కాల్పులతో దండకారణ్యం దద్దరిల్లింది ఈ ఎదురు కాల్పులలో జిల్లా ఎస్పీ గౌరవరాయి తెలిపిన వివరాల ప్రకారం 9 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు నిర్ధారించారు 9 మృతదేహాలు స్వాధీనపరుచుకున్నట్లు తెలిపారు 9 మందిలో ఒకరు సెంట్రల్ కమిటీ సభ్యుడిగా గుర్తించారు మిగతా ఎనిమిది మంది వివరాలు తెలియాల్సి ఉంది ఇంకా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది

## కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేసిన ఎమ్మార్వో




**శంకరపట్నం,సెప్టెంబర్ 03(మనవార్త ప్రతినిధి నేరెల్ల సంతోష్)** శంకరపట్నం మండల కేంద్రంలోని కేశవపట్నం కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని, వైద్యాధికారి గొట్టే శ్రావణ్ కుమార్ తో కలిసి ఎమ్మార్వో బత్తుల భాస్కర్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాధవి కి ఎమ్మార్వో పలు సూచనలు చేశారు. విద్యార్థినిలకు సరియైన సమయానికి మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. పాఠశాల ఆవరణలో కలియతిరిగి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వం విద్యార్థినిలకు నాణ్యమైన విద్య,వసతి, పౌష్టిక ఆహారం అందిస్తోందని, విద్యార్థినిల విద్యా ఆరోగ్యం పట్ల రాజీపడే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. విద్యార్థుల హాజరు శాతాన్ని ప్రిన్సిపాల్ నుఅడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, బండారి తిరుపతి,మొలంగూరి సదానందం, హిస్సమోద్దిన్, షారుఖ్,ప్రవీణ్,శ్రావణ్, తదితరులు ఉన్నారు.

## కన్నెపల్లిలో ఘనంగా పొలాల అమావాస్య



**మంచిర్యాల్ సెప్టెంబర్ 03 ( మన వార్త ప్రతినిది)** బెల్లంపల్లి నియోజకవర్గం లోని కన్నెపల్లిలో సిద్ధార్థ కాలనీవాసుల ఆధ్వర్యంలో మంగళవారం పోలాల అమాస పండుగను రైతులు వారి కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. రైతులు ప్రతిరోజు పొలాలకు ఉపయోగించే నాగలి ఇతర పరికరాలకు పూజలు చేశారు. అంతకుముందు దుఃఖదు ఉండడానికి నిరంతరం శ్రమించే ఆవులను స్నానాలు చేయించి కాళ్లకు పసుపులతో బొట్లు పెట్టారు. ఆవుల నుదుట కుంకుమ పెట్టి హారతులు ఇచ్చారు. తమ పంటలకు పండించే గోమాతలను చల్లగా చూడాలి అని పూజలు చేశారు. ఉత్సాహంగా గీతాలు ఆలపించారు. వారి వారి పంట పొలాల్లో కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కాన్నేపల్లి సిదార్థా యూత్ అధ్యక్షుడు చంద్రగిరి రాహుల్ చంద్రగిరి రాజయ్య జాడి మల్లేష్ రాజన్న వెంకటేష్ గోమాస శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ బాధితులను ఆదుకోండి...



**సత్తుపల్లి, సెప్టెంబర్3( మన వార్త ప్రతినిధి )** గత కొద్ది రోజులుగా వస్తున్న వర్షాలతో ఇబ్బందులు పడుతున్న పేదలకు తక్షణ పరిహారం చెల్లించండి. వివిధ గ్రామాల్లో ప్రజల గోడు వర్ణాతీతంగా ఉంది. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ సత్తుపల్లి మండల పరిధిలో వివిధ గ్రామాల్లో గత ఐదు రోజులగా కురుస్తున్న తుఫాన్ కారణంగా సామాన్య పేద ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని కనీసం తలదాచుకోవడానికి ఇల్లు లేక అనే ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అనేక ప్రాంతాల్లో పేదలు తమ ఉంటున్న గుడిసెలు మునిగిపోయి అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని గంగారం, బేతుపల్లి,చెరుకుపల్లి, తుమ్మల నగర్, కాకర్లపల్లి, సిద్ధారం, రామానగరం కాలనీ ఇంకా అనేక గ్రామాల్లో వర్షాలు కారణంగా ఈ ప్రాంతాలలో ఉండటానికి ఇల్లు లేక తినటానికి తిండి లేక చేయటానికి పనులు లేక అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని ఈ వర్షం పై ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా ప్రతి కుటుంబానికి తక్షణ సహాయంగా 10,000 ఆర్ధిక సహాయం చేయాలని దండు ఆదినారాయణ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. సత్తుపల్లి పట్టణంలో అనేక ప్రాంతాల్లో ముఖ్యంగా జంగాల కాలనీ,వెంగళరావునగర్ ఎన్టీఆర్ కాలనీ,జవహర్ నగర్ ప్రాంతాల్లో పేదలు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే సర్వే చేపట్టి పేదలకు తక్షణం ఆర్థిక సహాయం చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు నియోజకవర్గంలో అనేక ప్రాంతాల్లో వాగులు వంకలు పొంగి రైతులు తీవ్రంగా నష్టం జరిగిందని నష్టపోయిన పంట పొలాల అంచనా వేసి వరి పంటకు ఎకరాకు25 వేల రూపాయలు మిర్చి పత్తి పంటలకు ఎగరానికి 50 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రులు అదే విధంగా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ రాగమయి దయానంద గారు మరియు ఇతర అధికార యంత్రాంగం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇంకా అనేక ప్రాంతాల్లో సమస్యలతో సతమవుతున్న ప్రజలను తక్షణ ఆదేశాయం చేయాలని దండు ఆదినారాయణ విజ్ఞప్తి చేశారు.

## వరదప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



**మంచిర్యాల్ సెప్టెంబర్ 03 ( మన వార్త ప్రతినిధి )** చెన్నూరు నియోజకవర్గం లోని వరద ప్రాంతాలలో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మంగళవారం పర్యటించారు. వరద బాధితులను పరామర్శించి తాను అండగా ఉంటానని భరోసానిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు సుందరశాల వద్ద గల సరస్వతి బ్యారేజ్ని సందర్శించి నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. పంట నష్టపోయిన రైతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని ఏమాత్రం వాము చేయనని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తెలుగు రాష్ట్రాల్లో విపరీతంగా వర్షాలు కురుస్తున్నాయని పేర్కొన్నారు. వరదలతో రెండు రాష్ట్రాల్లో తీరని నష్టం జరిగిందని చెప్పారు. తెలంగాణలోని ఖమ్మం జిల్లాలో అపారమైన నష్టం వాటిల్లిందని తెలిపారు. ప్రజల కష్టసుఖాలను తెలుసుకోవడంతో పాటు వారికి అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లాలో పర్యటించి పరిస్థితులను సమీక్షించడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి వరద నష్టాన్ని అంచనా వేసి తాత్కాలిక సహాయం కింద కేంద్ర ప్రభుత్వం రెండు వేల కోట్లు మంజూరు చేయాలని కోరడం జరిగిందని తెలిపారు. వెంటనే కేంద్రం కూడా తక్షణమే స్పందించి వరద సహాయం మంజూరు చేయాలని చెప్పారు. చెన్నూరు నియోజకవర్గం విషయానికి వస్తే ప్రతి వర్షాకాలంలో పంటలు మునిగిపోవడానికి కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ కారణం అవుతుందని వెల్లడించారు. 33 వేల కోట్లతో నిర్మాణం కావలసిన ప్రాజెక్టును లక్షల కోట్లకు పెంచి కేసీఆర్ కుటుంబం పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడిందని చెప్పారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం వల్ల కాంట్రాక్టర్లు సంపన్నులుగా మారారని పేర్కొన్నారు. 80 వేల పుస్తకాలు చదివానని పదే పదే చెబుతున్నా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏమాత్రం అవగాహన లేకుండా మాట్లాడం సిగ్గుచేటు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పంపులను ఆన్ చేయకపోతే 50,000 మందితో ధర్నా చేస్తామని అవగాహన రాహిత్యంతో మాట్లాడడం ఏమిటని ప్రశ్నించారు. ప్రస్తుతం మాజీ ముఖ్యమంత్రి వచ్చి అన్నారం ఎల్లంపల్లి ప్రాజెక్టు నీరు ఎటు వెళ్తున్నాయో చూస్తే అర్థమవుతుందన్నారు. నీటినిపులను సంప్రదించకుండా ప్రాజెక్టులు నిర్మాణం చేస్తే పంటలు నీట మునిగిపోతే మంచిగా పండుతాయి అని ధ్వజమెత్తారు.

## వర్షాలతో నీటి ముంపుకు గురైన కాలనీలను సందర్శించిన ప్రణవ్ ..



**జమ్మికుంట, సెప్టెంబర్ 03( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీతోపాటు, పిట్టలవాడ, అంబేద్కర్ కాలనీ, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఏరియా లో,16 వ వర్డ్ మోత్కులగూడెం, కాలనీ లో గత రెండు రోజుల క్రితం కురిసిన వర్షాలతో నీట మునిగిన ఇండ్లను హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు వరద భాదితులు ప్రణవ్ కు తమ సమస్యలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం వర్షాలు వచ్చాయంటే ఇంట్లోకి నీళ్లు వచ్చి వస్తువులన్నీ తడిచిపోతున్నాయని, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. ఎగువన ఉన్న మడిపల్లి, కొత్తపల్లి శ్రీరాములపల్లి గ్రామాల నుండి వరద నీరు దిగువన ఉన్న హౌసింగ్ బోర్డ్ కాలనీలోకి వస్తున్నాయని . గతంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు వచ్చి వరద కాలువ నిర్మిస్తామని హామీ ఇచ్చారు తప్ప ఇప్పటివరకు పనులను ప్రారంభించలేదని కాలనీవాసులు ప్రణవ్ కు మొరపెట్టుకున్నారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి అండగా ఉంటుందని, వరద కాలువలు నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అందుబాటులో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలు బాధితులకు సహాయ సహకారాలు అందించాలని అన్నారు.

# శ్రీవిశ్వేశ్వర స్వామి ప్రత్యేక పూజలు



**జమ్మికుంట, సెప్టెంబర్ 03( మన వార్త ప్రతినిధి):** శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం బొమ్మల గుడిలో శ్రావణఅమావాస్య సందర్భంగా అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో లక్ష బిల్వార్చన సహిత మహాన్యాస పూర్వక రుద్రాభిషేకము ఆలయ అర్చకులు మండలేముల వేణుగోపాల శర్మ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పూజా కార్యక్రమాన్ని పాల్గోని వీక్షించీ తరించారు.

# 2లక్షల రుణమాఫీ కాని కుటుంబాల నిర్ధారణ



**హసన్ పర్తి సెప్టెంబర్3(మనవార్తప్రతినిధి కోడెపాకశ్రీకాంత్):**ప్రజా పాలనలో భాగంగా 2 లక్షల లోపు రుణమాఫీ కాని వారి కుటుంబ నిర్ధారణకై మంగళవారం భీమారం గ్రామంలో రైతు వేదిక వద్ద సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి అనురాధ, ఏఈఓ కల్పనలు భీమారం రైతుల అప్లికేషన్లు తీసుకొని, పరిశీలించి అప్డేట్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొని 2 లక్షల లోపు రుణమాఫీ కాని లబ్ధిదారుల జాబితాను అధికారులకు అందజేసి,అప్డేట్ చేయడానికి సహకరించారు. ఈ మేరకు వారు ప్రజాపాలనకు వచ్చిన వ్యవసాయ అధికారులను అభినందించారు.

# పలు ఆలయాల్లో చోరీ



**గంభీరావుపేట సెప్టెంబర్ 3 మనవార్తా ప్రతినిధి**
గంభీరావుపేట మండల కేంద్రంలో రెండు ఆలయాల్లో గుర్తుతెలియని వ్యక్తులు మండల కేంద్రంలోని ఎల్లమ్మ టెంపుల్ మరియు మహంకాళి టెంపుల్ లోని హుండీ పగలగొట్టి ఎల్లమ్మ టెంపుల్ లో హుండీలోని నగదు 12 వేల రూపాయలతో పాటు పది తులాల వెండి, సీసీ కెమెరా యొక్క హార్డ్ డిస్క్ తోపాటు మహంకాళి టెంపుల్ లో మూడు గ్రాముల బంగారు ముక్కుపుడక హుండీలోని 3000 రూపాయలను పగలగొట్టి గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారని గౌడ సంఘం అధ్యక్షులు బంగ్లా రాజు గౌడ్, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఫిర్యాదు స్వీకరించిన ఎస్ఐ బి రామ్మోహన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# హత్యాయత్నం కేసులో నిందితుడు అరెస్ట్



**హసన్ పర్తి సెప్టెంబర్3(మనవార్తప్రతినిధి కోడెపాకశ్రీకాంత్):** 2023 సంవత్సరంలో నమోదైన హత్యాయత్నం కేసులో నిందితుడైన హసన్ పర్తి గ్రామానికి చెందిన బలుస్కోరి వినయ్ ఏ రిచ్ ను హసన్ పర్తి పోలీస్ లు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. 2023 డిసెంబర్ లో హసన్ పర్తి గ్రామానికి చెందిన జల్లి అక్షయ్ కుమార్ అనే వ్యక్తిని, నిందితుడు వినయ్ ఏ రిచ్ ఫోన్ చేసి రోడ్డుకు రమ్మని పిలిచి వైన్ షాప్ దగ్గర బీర్లు తీసుకొని తాగమని బలవంతం చేశాడు. అందుకు నిరాకరించిన అక్షయ్ కుమార్ ను ఇష్టం వచ్చినట్టు కొడుతూ ముఖంపై కొట్టగా రక్తం రాగా, గాయమును కడుగుకునుటకు అక్షయ్ కుమార్ చికెన్ సెంటర్ దగ్గర గల నల్ల దగ్గరికి వెళ్ళగా వెంటనే చికెన్ సెంటర్లో గల కత్తులను తీసుకొని అక్షయ్ కుమార్ పై హత్యాయత్నం చేశాడు. హత్యాయత్నాన్ని అడ్డుకున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నడుపుతున్న తుమ్మ లక్ష్మణ్, అతని భార్య లక్ష్మీ లను, అక్కడ బజ్జీలు తినడానికి వచ్చిన పూనం సురేష్ ను, చికెన్ సెంటర్ యజమాని అమీరుద్దీన్ ను విచక్షణ రహితంగా కొట్టి గాయపరిచాడు. నిందితుడు బలుస్కూరి వినయ్ ఏ రిచ్ పై హత్యాయత్నం కేసు నమోదు చేయడం జరిగింది. అప్పటినుండి నిందితుడు పోలీసుల నుండి తప్పించుకుంటూ తిరుగుతుండగా మంగళవారం నిందితున్ని అరెస్ట్ చేసి, అతను హత్యాయత్నానికి ఉపయోగించిన కత్తిని సీజ్ చేయడం జరిగింది. నిందితుడిని కోర్టులో హాజరుపరుచి, జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించినట్టు సర్కిల్ ఇన్స్పెక్టర్ చేరాలు తెలిపారు.

# ప్రజా సేవ చేయాల్సిన సమయంలో ప్రతిపక్షాలపై దాడులా



**–మాజీ మంత్రులు, బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులపై దాడిని ఖండిస్తున్నా....**

**–మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్...**

**హన్మకొండ సెప్టెంబర్ 3(మనవార్తప్రతినిధి కోడెపాకశ్రీకాంత్):**ఖమ్మం జిల్లాలో తీవ్ర వర్షాపాతం, వరదలు కారణంగా నీట మునిగిన కాలనీలు, ఇబ్బంది పడుతున్న ప్రజలను పరామర్శించడానికి అదేవిధంగా అండగా నిలిచేందుకు వెళ్లిన మాజీ మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులపై కాంగ్రెస్ గుండాల దాడిని ఖండిస్తున్నా అని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ప్రజా సేవ చేయాల్సిన సమయంలో... ప్రతిపక్షాలపై దాడులా అని ప్రశ్నించారు. బాధితులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ఖమ్మం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ చెందిన ప్రజా ప్రతినిధులు ప్రజల కష్టాల్లో తోడుగా ఉంటున్నారని ఈర్షతోనే దాడికి పాల్పడ్డారని పేర్కొన్నారు. ప్రజలకు ఆపత్కాలంలో అండగా ఉండలేని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ అని అని విమర్శించారు. ప్రజలు ఎప్పుడూ క్షేమంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ కోరుకుంటుందని, కానీ గతంలో దురదృష్టవశాత్తు జరిగిన వరదలు, విపత్తులను కేసీఆర్ సర్కార్ సమర్ధవంతంగా ఎదుర్కొందని వివరించారు. చేతగాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు.

# ప్రభుత్వ భూమిలో ప్రవేశించలేదు




**–కమ్మ రోళ్ల బండ 461 లో మేమున్నాం...**

**–2021 లో ఎడి సర్వేకు దరఖాస్తు చేసా...**

**–పాత్రికేయులతో చైర్మన్ ట పి ఆర్...**

**అమీన్పూర్: సెప్టెంబర్ 03 (మన వార్త ప్రతినిధి )** 461 సర్వే నంబరు గల పట్టా భూమిలో ఉన్న నిర్మాణాలను రెవెన్యూ అధికారులు కూల్చివేశారని గతంలో కమ్మరోళ్ల బండగా పిలిచే ఈ భూమిని నేను కొనుగోలు చేశానని 2021లో ఏ డి సర్వే కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందని నేటి వరకు సర్వే చేయకపోగా ప్రభుత్వ భూమిగా పరిగణించి కూల్చివేతలు చేపట్టడం సమంజసం కాదు మున్సిపాలిటీకి ప్రథమ పౌరుడనైన నన్ను కొందరు తప్పుడు వ్యక్తిగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని చైర్మన్ పాండురంగా రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు కూల్చి వేతల విషయంలో ఇకపై చట్టపరంగా ముందుకు వెళ్తానని అన్నారు.

# కబ్జాకు గురైన స్థలాన్ని కాపాడాలని ఏం ఆర్ ఓ కు వినతి..




**జమ్మికుంట, సెప్టెంబర్ 03( మన వార్త ప్రతినిధి):**
ఆబాది జమ్మికుంట ఎస్సీ కాలనీ నుండి గుండ్ల చెరువుకు వెళ్లే ప్రధాన కాలువ స్థలాన్ని కబ్జా, నిర్మాణం కై తహసిల్దార్ కు వినతి పత్రాన్ని కాలనివసూలు అందించారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని నాయిని చెరువు నుండి ఆబాది జమ్మికుంట ఎస్సీ కాలనీ మీదుగా వెళ్లే ప్రధాన కాలువ కబ్జాకు గురికావడం జరిగిందని ఇట్టి కాలువను కలుపుకొని ఉన్నటువంటి పట్టాదారు భూముల సర్వే నెంబర్లు 1166, 1176, 1177, 1178 లలో గల భూమికి ఇరువైపులా ఉన్న భూపట్టాదారులు, ఇండ్ల స్థలాలు కలిగిన యజమానులు ప్రధాన కాలువ స్థలాన్ని కబ్జా చేయడం ద్వారా ఇట్టి కాలువ గుండా వెళ్ళవలసిన వరుద నీరు గుండ్లచెరువులో కలవకుండా రోడ్డుపైకి వచ్చి సమీపముగా ఉన్నటువంటి ఆబాది జమ్మికుంట ఎస్సీ దళిత గృహాల్లోకి వరద నీరు వచ్చి చేరుతున్నాయని ఆబాది జమ్మికుంట ఎస్సీ కాలనీ వాసులు వాపోయారు. అందువల్ల తమ ఇళ్లకు ప్రమాదం జరిగే అవకాశం ఉన్నదని అట్టి నీటి గుంతలలో నీరు ఆగడం వలన ఈగలు దోమలు వ్యాధికారక జీవులకు ఆ నీరు ఆవాసంగా చేరి అవి మా ఇండ్లలో ఇంటి లోపలికి చేరి వృద్ధులకు, చిన్న పిల్లలకు అందరికీ వ్యాధికారక విష జ్వరాలు ప్రబలి అనారోగ్య బారిన పడుతున్నారు. కావున నక్ష ప్రకారం ఉన్న ప్రధాన కాలువను కొలతల ప్రకారం నిర్మించి కబ్జా చేసిన వారిపైన కఠిన చర్యలు తీసుకొని అట్టి కాలువ స్థలాన్ని వారి వద్ద నుండి స్వాధీనపర్చుకొని కాలువను పునర్నిర్మానం చేసి ఆబాది జమ్మికుంట ఎస్సీ కాలనీ దళిత ప్రజలమైన తమకు న్యాయం చేయాలి అని ఎస్సీ కాలనీ వాసులు జమ్మికుంట తహసీల్దారుకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

# హైడ్రాను జిల్లాలకు కూడా విస్తరింప చేస్తామని ప్రకటించిన రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు



**భద్రాది కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 3( మనవార్త ప్రతినిధి)**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత నాలుగైదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు తుఫాను మూలంగా రాష్ట్రం తో పాటు పక్క రాష్ట్ర ఆంధ్ర కూడా అతని అవుతుంది అందులో భాగంగానే ఖమ్మం పర్యటనకు విచ్చేసిన రేవంత్ రెడ్డి పరిస్థితి పరిశీలించిన అనంతరం హైడ్రా లాంటి వ్యవస్థ జిల్లాలకు కూడా విస్తరింప చేస్తామంటూ నేడు జరిగిన మీడియా సమావేశంలో ప్రకటించడం హర్షనీయమని సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వా నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని చెరువులు కుంటలు నాలాల పరిరక్షణ లేకపోతే భవిష్యత్తులో అతివృష్టి వచ్చినప్పుడల్లా క్లిష్ట పరిస్థితులు ప్రజలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జిల్లాల్లో కూడా ప్రత్యేక యంత్రంగాన్ని ఏర్పాటు చేసి యుద్ధ ప్రాతిపదికన చెరువులు కుంటలు నాళాలతో పాటు స్మశానాలు కాపాడేందుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని రాష్ట్ర ప్రజలు స్వచ్ఛంద సంస్థలు సేవా సంస్థలు, ప్రకృతి ప్రేమికులు ప్రజల కోసం నిత్యం పోరాటాలు చేసే ప్రజా నాయకులు అందరూ రాజకీయాల కచ్చితంగా హైడ్రా విస్తరణలో అండదండగా నిలబడాలని ఆయన పిలుపునిచ్చారులి

# జమ్మికుంటలో 700 గ్రాముల గంజాయి పట్టివేత..

**–ఐదుగురు యువకుల అరెస్ట్.**


**జమ్మికుంట, సెప్టెంబర్ 03( మన వార్త ప్రతినిధి):**
700 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకుని,ఐదుగురు యువకులను అదుపులోకి తీసుకున్నట్లు సీఐ రవి తెలిపారు. సీఐ వివరాల ప్రకారం జమ్మికుంట పట్టణంలో మంగళవారం పట్టణ ఎస్సై టి వివేక్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా గణేష్ నగర్ ఏరియాలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఐదుగురు వ్యక్తులను ఎస్సై ఆపి వివరాలను అడగగా పారిపోయే ప్రయత్నం చేశారు. వారిని పట్టుకొని తనిఖీ చేయగా 700 గ్రాముల గంజాయి వారి వద్ద లభించినట్లు. వారిని ఎక్కడి నుండి ఈ గంజాయిని తీసుకువచ్చారని ప్రశ్నించగా మండలంలోని బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన ఎండి అక్రమ్ అనే వ్యక్తి మాకు అమ్మినట్లు ఆ యువకులు తెలిపారని, గంజాయి నీ తీసుకున్న వారి వివరాలు భావండ్లపల్లి అఖిల్, పస్తం కుమార్, చాందల్య కిషోర్, వెలిషోజుల విష్ణువర్ధన్ గా నిర్ధారించినట్లు,వారిని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ వరగంటి రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సిఐ వర గంటి రవి మాట్లాడుతూ యువత మాదకద్ర వ్యాలకు దూరంగా ఉండాలని ప్రభుత్వ నిషేధిత గంజాయి గుడుంబా లాంటి మాదక ద్రవ్యాలను అమ్మిన కొన్నా చట్టపరంగా శిక్షార్హులని హెచ్చరించారు.

# పరిసరాల పరిశుభ్రతపై సభ్యులకు అవగాహన..



**జమ్మికుంట, సెప్టెంబర్ 03( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని సంఘ సభ్యులకు పరిసరాల పరిశుభ్రతపై మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ అవగహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి మహిళా ముందడుగు వేసి పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుతూ, వర్షాల వల్ల నీరు నిల్వ ఉన్న చోట ప్రతి శుక్ర, మంగళ వారాలలో డ్రై డే నిర్వహించి, మీ ఇంటితో పాటు చుట్టూ పక్కల ఇండ్లలో కూడా డ్రై డే చేయు విధంగా అవగాహన కల్పించాలన్నారు. నీరు నిల్వ ఉన్న చోట దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు పాటించాలని అన్నారు. వార్డులలో వచ్చే చెత్త బండికి తడి, పొడి చెత్తను వేరు చేసి వాహనాలకు అందించాలన్నారు. ప్రతి సంఘ సభ్యురాలు బ్యాంకు ద్వారా అందించే రుణాలతో ఆర్థిక ఎదుగుదలకు ఉపయోగించాలని కమీషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జీ రాజిరెడ్డి, సిఎల్ఆర్పీ జ్యోతి, మంజుల, ఆర్పీలు దేవేంద్ర, సునీత, రజిత, కె రజిత, అభేద భాను, మల్లీశ్వరిలతో పటు పలు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో విజయ్ ది గోట్ విడుదలకు కొత్త ప్లాన్...




వెంకట్ ప్రభు దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. తమిళ్, తెలుగు, హిందీ భాషల్లో గ్రాండ్‌గా సందడి చేయనుంది. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. మేకర్స్ తెలుగు రాష్ట్రాల్లో విడుదల తేదీన ఉదయం 4 గంటలకు షోలు ప్లాన్ చేస్తున్నారన్న వార్త ఒకటి ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇది అభిమానులకు గుడ్ న్యూస్ అయినప్పటికీ.. దీనికి సంబంధించి మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ ఎల్‌ఎల్‌పీ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ప్రేమలు ఫేం మమితా బైజు కీలక పాత్రలో నటిస్తోంది. పొలిటికల్ థ్రిల్లర్ జోనర్‌లో వస్తోన్న ఈ చిత్రంలో ప్రశాంత్, ప్రభుదేవా, స్నేహ, లైలా, యోగిబాబు మిక్ మోహన్, జయరాం, వీటీవీ గణేశ్, అజ్మల్ అమీర్, మనోబాల ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడక్షన్ బ్యానర్‌పై తెరకెక్కిస్తుండగా.. యువన్ శంకర్ రాజా మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు.